
Ph.D.



S. Sridhar



చేస్తారా ?





This book

is

Dedicated

to

All

Research Scholars

ముందుమాట

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః

గురురేవ పరంబ్రహ్మ తస్మై శ్రీగురవే నమః

మొదట గురువుకి పాదాభివందనం చేస్తూ ఆరంభిద్దాము.

మన దేశాన్ని మరింత ముందుకు తీసుకొని పోవాలంటే ఎక్కువ మంది పరిశోధన చేయాలి. ప్రతి విద్యార్థికి పరిశోధన చేయమని ప్రోత్సహించాలి. అలాగే పరిశోధన చేసేవారికి కూడా ప్రోత్సహించాలి. మీ పరిశోధన సులభతరం చేయడము మరియు మీరందరికి చేయూత నియ్యడమే నా లక్ష్యంగా ఈ పుస్తకాన్ని వ్రాశాను.

రిసర్చ్ చేసేముందు మనము ఏమి తెలుసుకోవాలి, ఎలాంటి గైడ్ ని ఎంచుకోవాలి, ఎక్కడ రిసర్చ్ చేయాలి, రిసర్చ్ ఎందుకు-ఎలా చేయాలి, అందులోని కష్టాలు మరియు ఇబ్బందులు, ఇలాంటి కొన్ని విషయాల గురించి ఈ పుస్తకం చదివితే మీకు అర్థం అవుతుంది.

ఈ పుస్తకం పరిశోధకులలకు అవగాహన కొరకు మాత్రమే అని గ్రహించవలెను.

మీ శ్రేయోభిలాషి,

యస్. శ్రీధర్.

విషయసూచిక

1. పరిశోధన (Research)

1. పరిశోధన అంటే ఏమిటి?

పరిశోధన అంటే ఒక విషయాన్ని కొత్తగా కనుక్కోవడం లేదా ఉన్న విషయాన్ని ఇంకాస్త మెరుగు పరచడం ఇలా మరెన్నో పద్దతులలో పరిశోధన గురించి చెప్పవొచ్చు.

2. పరిశోధన ఎందుకు చెయ్యాలి ఎవరికి లాభం?

పరిశోధన వళ్ళ దేశం పురోగతిస్తుంది. ఇతర దేశస్తులు చేసిన వస్తువును తిరిగి స్వతహాగా మనము చేయగలిగితే మెల్ల మెల్లగా ఇతర దేశాల మీద ఎక్కువగా ఆధార పడక్కర్లేదు. మీ తెలివితేటలు, మీకు ఉన్న పరిజ్ఞానాన్ని సంపూర్ణంగా ఉపయోగిస్తూ మీరు కొత్త విషయాల మీద పరిశోధన చేస్తూ అన్ని రంగాలలో మనిషి జీవన శైలిని సులభతరం మరియు

ఉపయోగకరంగా చేస్తూ ప్రకృతిని హాని వాటిల్లని విధంగా మన పరిశోధన లక్ష్యంగా ఉంటూ, మీ కింద పనిచేసే పరిశోధకులను కూడా ముందుకు నడిపిస్తూ దేశాన్ని అభివృద్ధిపదంలో తీసుకెల్లాలి.

మీరు పరిశోధన చేయాలని మనస్సులో నిశ్చయించుకున్న తరువాత. మీరు మొట్టమొదట చేయవలసిన పని ఏంటంటే. మీకు పరిశోధన చేసే అర్హత ఉందా/లేదా? చూసుకోవాలి దీని గురించి వివరంగా తరువాత చెబుతాను. యు.జి.సి. నిబంధనలను చదివి పూర్తిగా అర్థం చేసుకోండి. ఇప్పుడు మీరు పిహెచ్.డి.కి దరఖాస్తు చేసుకుంటున్న ఆ విశ్వవిద్యాలయం యు.జి.సి. నిబంధనలను పాటిస్తోందా? చూసుకోండి లేకపోతే మీ డాక్టరేట్ చల్లదు. ఇప్పుడు చాలా మంది ఎక్కడ ఉద్యోగం ఊడుతుందో అన్న భయముతో ఏదో ఒక

విశ్వవిద్యాలయములో పిహెచ్.డి. చేస్తే మీరు భవిష్యత్తులో ఇక్కట్లు పడతారు.

మీకు పరిశోధన చేసే అర్హత ఉందా/లేదా? పరిశోధన చెయ్యాలంటే మీకు పట్టుదల ఉండాలి, ఓపిక మరియు సహనం ఉండాలి ఈ మూడిట్లో మీకు ఏది తక్కువ ఉన్నా మీరు దయచేసి పిహెచ్.డి. చెయ్యకుండా ఉండటం ఉత్తమం. ఎందుకంటే పిహెచ్.డి.లో ఒకరిని నమ్మి మీరు పరిశోధన చెయ్యలేరు కాబట్టి. మీరు చేరే ముందు నీకు నేను సహాయం చేస్తానని చాలా మంది చెబుతారు కానీ వారికే తీరిక ఉండదు. కేవలం మీకు సలహాలు తప్ప మీకు సహాయం చేసే అవకాశాలు చాలా చాలా తక్కువ.

ఎవరైనా మీకు సహాయం చేస్తున్నారంటే దాని వల్ల అతనికి ఏదైనా ఉపయోగం ఉంటే తప్ప సహాయం చెయ్యరు లేదా కొత్త విషయం నేర్చుకుంటాము / నేర్చుకోవచ్చు అనే జిజ్ఞాస ఉంటే

తప్ప సహాయం చెయ్యరు అందరూ వారికి తెలిసినంత సహాయం మీకు తప్పక చేస్తారు మీరు వాటి నుండి పరిశోధనను మీకు ఉన్న సృజనాత్మకతతో మీ పరిశోధనను పరిపూర్ణం చేసుకోవచ్చు. పరిశోధన ఒక్క చోట ఉండి చేయడమే కాకుండా వివిధ కాలేజీలకు, పెద్ద కార్మాగారలకు ఇతరత్ర ప్రదేశాలకు వెళ్ళి పరిశోధన చేయవలసి వస్తుంది. మీకు వివిధ రంగాలలో ఉన్న నిపుణుల అవసరము తప్పక పడుతుంది. మీరు చేసే పరిశోధన మీద పేరు గడించిన వారి సలహాలు మరియు మంచి నైపుణ్యత కలిగిన వారి సలహాలు మీ పరిశోధనను సులభతరం మరియు సరైన మార్గంలో తీసుకెలతాయి. మీరు చేసే పరిశోధన ఎంత వరకు పూర్తి కావచ్చు అది పూర్తి అయ్యే అవకాశముందా లేక మీరు చేసే పరిశోధన జీవితకాల పరిశోధనా? అని చెప్పే నిష్ణాతులు మన

దేశంలో లేకపోలేదు. భారత ప్రభుత్వం చాలా విధాలుగా పరిశోధనను ప్రోత్సహిస్తుంది.

3. పరిశోధన Full Time చెయ్యాలా లేద Part Time చెయ్యాలా?

పార్ట్ టైం పిహెచ్.డి ఎవరు చేయ్యాలంటే, వారు చేసే వృత్తి మరియు చేసే పరిశోధన ఒకే దానిమీద ఉన్నప్పుడు వారికి ఉద్యోగాన్ని వదిలి చెయ్యాల్సిన అవసరము ఏ మాత్రము లేదు. ఎందుకంటే మీకు చాలా వరకు మీకు కావల్సిన సహాయం అక్కడ నుంచి లభిస్తుంది. అయినా కూడా పరిశోధనలో మంచి నైపుణ్యమున్న ప్రొఫెసర్ల సహాయమేకాకుండా నైపుణ్యమున్న చాలా వ్యక్తుల అవసరము మీకు పడుతుంది. ఇవన్నీ మీరు ఆలోచించిన తరువాతే పార్ట్ టైంలో చేరడం మంచిది.

ఫుల్ టైం వళ్ళ మీకు లాభాలు మరియు నష్టాలు కూడా లేకపోలేదు. లాభాలు ఏంటంటే మీరు పూర్తిగా మీ గైడ్

సహాయంతో ముందుకు సాగిపోవచ్చు. అంటే మీ సృజనాత్మకత (క్రీఏటివిటి) అంతగా అక్కర్లేదు కాని నేను ఇక్కడ ఒక్క మాటలో చెప్పిన విధంగా మరియు అంత సులువుగా మీరు ఊహించే విధంగా అసలు ఉండదు. ఇలా మీకు ఉండటం ఇబ్బంది లేదనుకుంటే సరే. ఇక నష్టాల విషయానికొస్తే మీ నిర్ణయాన్ని మీ గైడ్ అంగీకరించక పోవచ్చు ఆ విషయములో మీ ఇద్దరికి గొడవ అవ్వచ్చు. మీరు చేస్తున్నది ఆయనకు నచ్చక పోవచ్చు. ఆయన చెప్పిందే మీరు చెయ్యాలని మీకు ఆజ్ఞాపించొచ్చు.

ఈ ఇక్కట్లు పార్ట్ టైం వారికి కూడా లేక పోలేదు. నాకు తెలిసిన వరకు పరిశోధనలో (పిహెచ్.డి) విషయంలో మీకు ఉన్న పరిజ్ఞాణం కంటే మీ గైడ్ ఆదేశాల మీదనే మీ పిహెచ్.డి. ఆధారపడిఉంటుంది దీని వళ్ళ మీకు మేలు/చేడు జరగవచ్చు.

మీరు మీ కలలని చంపుకొని పరిశోధన చేయ్యాల్సొస్తుంది మరెన్నో ఇక్కట్లు లేకపోలేదు.

4. Ph.D.లో ఎలాంటి వారు గైడ్ గా ఉంటే బాగుంటుంది?

ఈ ప్రశ్నకు జవాబు ఇవ్వడమనేది ఒక పగటి కళ. ఈ ప్రశ్నకు సరైన జావాబులు ఉండొచ్చునేమో కానీ. నా గైడ్ చాల మంచివారు అని తన మనస్సులో అనిపించడం చాలా చాలా అదృష్టం/పుణ్యం చేసుకున్న వారికే జరుగుతుంది. ఎందుకంటే Ph.D.లో పడిన పాట్లు ఇక జీవితంలో ఎక్కడకూడా పడరని నా అభిప్రాయం.

ఇక ఎలాంటి గైడ్ ఉంటే బాగుంటుంది అన్న విషయానికొస్తే... ఇదొక పరిశోధనే అని చెప్పాలి.

1. మీరు పరిశోధన చేసే విషయం మీద మీరు ఎంచుకున్న గైడ్ అందులో నిష్ణాతులై ఉండాలి. అది ఎలా తెలుసుకోవాలంటే

వారు ఆ విషయం మీద ఎలాంటి పరిశోధన మీద రిసర్చ్ పేపర్స్ ప్రచురించారు, వారు ప్రచురించిన రిసర్చ్ పని మీకు ఉపయోగకరంగా ఉంటుందా లేదా అని ఆలోచించాలి. అది మీకు సరిపోతుంది అని అనుకుంటే.

2. ఆ గైడ్ గురించి మరియు ఆయన ప్రచురించిన రిసర్చ్ పేపరులో ఉండే వ్యక్తుల దగ్గరికి వెళ్ళి ఆయన గురించి తెలుసుకోవడానికి ప్రయత్నించండి. మీరు వాళ్ళ దగ్గర వెళ్ళి అడిగినంతమాత్రాన వారు అన్నీ నిజాలు అసలు చెప్పలేరు, చెప్పరుకూడా.

3. ఇప్పుడు మీరు ఆ గైడ్ దగ్గరకు వెళ్ళి మీకు ఉన్న సందేహాలను ఆయనతో చర్చించండి. మీకు ఆయన మీద, ఆయనకు మీకు మీద మంచి అభిప్రాయం ఉంటే ఆయన మీకు ఉన్న తెలివితేటలను చాలా క్షున్నంగా పరీశీలించాలి.

4.ఆయన వేసే ప్రశ్నలకు మీరు సమాధానం ఇవ్వలేక పోయామని మీరు ఆయనకు అన్నీ తెలుసు, ఈయనే మంచి గైడ్ అని తప్పుడు నిర్ణయం తీసుకోవద్దు.

5. కొందరు ప్రొఫెసర్లు చాలా కష్టపడి పైకొచ్చింటారు వారు ఇప్పుడు సుఖపడాలని మీకు ఏమాత్రం సహాయం చెయ్యరు. అందుకు వారి ప్రొఫైల్ చూసి మోసపోవద్దు.

6. Ph.D.లో వారు ఎంత జ్ఞానులు అన్న విషయంకంటే, వారు ఎంత సహాయపడతారు, ఎలాంటి మార్గాన్ని చూపిస్తారు/చూయించారు అన్న విషయం అన్నింటికంటే ముఖ్యమైంది. దీనికి ఉదా: లోభి దగ్గర డబ్బు ఎక్కువ ఉన్నాకూడా వాడు ఖర్చు చెయ్యడు. ఇలాగనే కొంతమందికి అపారమైన తెలివితేటలు ఉన్నా, వారు మనతో పంచుకోరు. ఇది తెలుసుకోవడానికి మీకు సమయం పట్టవచ్చు. అలాంటి వ్యక్తి మీకు అవసరమా? మీరు నిర్ణయించుకోండి.

7. కొంత మంది గైడ్లు టార్చర్ పెట్టడం చేస్తారు అంటే కొంతమంది నిర్ధారిత సమయం మీద కఠినంగా ఉండటం. మరికొందరు వారి ఇంటి పనులకు, సొంత పనులకి వాడుకోవడం, వారి ఖర్చులు మీతో పెట్టించటం. వాడుక అంటే ఇలా కూడా ఉంటుందా అన్నది ఈ ప్రక్రియలో అర్థమైపోతుంది.

***

2. సాహిత్య అధ్యయనం

(Literature Survey)

మొదటి సంవత్సరం మీ పరిశోధనకు అనుసరించి సబ్జెక్ట్లు కేటాయిస్తారు ఈ నిర్ణయాన్ని మీకు ఎక్స్టర్నల్ డాక్టరల్ కమిటీ మెంబర్ (External DC member) మరియు Internal DC members మరియు మీ Supervisor (గైడ్) తీర్మానిస్తారు. మీరు ఈ సబ్జెక్ట్ క్షున్నంగా చదివితే మీకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇందులో పరిశోధన పద్దతి (Research Methodology) అందరికీ కామన్ సబ్జెక్ట్ గా ఉంటుంది. External DC member మీ విశ్వ విద్యాలయానికి సంబంధించిన ప్రొఫెసర్ ఉండరు.

పరీక్షలు వ్రాసి అన్ని సబ్జెక్టలో ఉత్తీర్ణులు అయిన తరువాత. మీరు ఎంచుకున్న విషయం మీద అధ్యయనం చెయ్యాలి (Literature survey).

ఈ అధ్యయనంలో 2016-2020 వరకు (అంటే నాలుగు లేక ఐదు సంవత్సరాల క్రితం) మీరు పరిశోధన చేసే వాటిలో పత్రిక (Journal) లో ప్రచురించ బడ్డ రిసర్చ్ పేపర్లు చదివి పూర్తిగా లేక పాక్షికంగా అర్థం చేసుకున్న తరువాత, ఆ పరిశోధనలో ఎలాంటి లోటుబాట్లు ఉన్నాయి, ఏ పద్దతులు ఉపయోగించారు, మునుపటి వాటికి ఎలాంటి మార్పు చేర్పులు చేశారు. ఈ పరిశోధన నుండి చివరిగా ఎవరికి ఉపయోగపడుతుంది. భవిష్యత్తులో ఏమి చెయ్యాలి, ఏమి చేస్తే మెరుగుపడుతుంది అనే విషయాలు ముంగింపులో పేర్కొంటారు.

మీరు పరిశోధన అంతరం (Research Gap) తెలుసుకున్న తరువాత మీరు దేని మీద పరిశోధన చెయ్యాలనుకుంటున్నారో మీ గైడ్ దగ్గర వెళ్ళి సంక్షిప్తంగా లేదా విశదీకరించి వివరణ ఇచ్చిన తరువాత ఆయన వాటి గురించి అన్వేషణ చేసి మీకు సలహా ఇవ్వడమో లేదా ఇందులో పరిశోధన చేసిన వ్యక్తుల దగ్గర కలిసి వారి అభిప్రాయాన్ని తీసుకొమ్మని చెప్పడమో ఇంకా మరెన్నో వివరాలు ఇవ్వవచ్చు.

పరిశోధన దేని మీద చెయ్యాలన్నది కూడా ఒక పరిశోధనే! దీనికి తక్కువ నుండి చాలా సమయం పట్టవచ్చు. దీనికి ఎక్కువ సమయం కేటాయించినా పరువాలేదు కానీ ఇందులో మీకు సహాయం లభిస్తుందా? లభించదా? మీ గైడ్ మీకు ఈ విషయంలో ఎంత వరకు సహాయపడగలరు? ఇక బయట ఎవరైన మీకు సహాయపడగలరా అన్వేషణ చేయండి.

ఇవన్నీ వివరాలు ప్రచురించబడ్డ జర్నల్ పేపర్ల నుండి మీకు తెలుస్తుంది.

ఇప్పుడు ఈ జర్నల్ పేపర్లు ఎక్కడ ఎలా అన్వేషణ చెయ్యాలి అన్న విషయం గురించి వివరిస్తాను చదవండి.

https://scholar.google.co.in/

Google Scholar

ఇలా క్రింద చూయించబడ్డ విధంగా కనిపిస్తుంది అందులో మీరు అన్వేషణ (Search) చెయ్యండి.

≡ Google Scholar 5G SIGN IN

Articles About 14,20,000 results (0.03 sec) My profile My library

Any time
Since 2020
Since 2019
Since 2016
Custom range...

Sort by relevance
Sort by date

include patents
include citations

Create alert

What will 5G be? [PDF] arxiv.org
JG Andrews, S Buzzi, W Choi, SV Hanly... - IEEE Journal on ..., 2014 - ieeexplore.ieee.org
What will 5G be? What it will not be is an incremental advance on 4G. The previous four generations of cellular technology have each been a major paradigm shift that has broken backward compatibility. Indeed, 5G will need to be a paradigm shift that includes very high ...
Cited by 6062 Related articles All 20 versions

Millimeter-wave beamforming as an enabling technology for 5G cellular communications: Theoretical feasibility and prototype results
W Roh, JY Seol, J Park, B Lee, J Lee... - IEEE ..., 2014 - ieeexplore.ieee.org
The ever growing traffic explosion in mobile communications has recently drawn increased attention to the large amount of underutilized spectrum in the millimeter-wave frequency bands as a potentially viable solution for achieving tens to hundreds of times more capacity ...
Cited by 1934 Related articles All 2 versions

Five disruptive technology directions for 5G [PDF] arxiv.org
F Boccardi, RW Heath, A Lozano... - IEEE ..., 2014 - ieeexplore.ieee.org
New research directions will lead to fundamental changes in the design of future fifth generation (5G) cellular networks. This article describes five technologies that could lead to both architectural and component disruptive design changes: device-centric architectures ...
Cited by 2945 Related articles All 22 versions

Next generation 5G wireless networks: A comprehensive survey
M Agiwal, A Roy, N Saxena - IEEE Communications Surveys & ..., 2016 - ieeexplore.ieee.org
The vision of next generation 5G wireless communications lies in providing very high data rates (typically of Gbps order), extremely low latency, manifold increase in base station capacity, and significant improvement in users' perceived quality of service (QoS), compared ...

పైన చూయించ బడ్డ arrow marks లను గమనించండి. ఎడమ వైపు చూయించిన Arrow marks చూయించే చోట click చేసి మార్చి చూడండి. మీకు ఉన్న సందేహాలు పరిష్కరించబడతాయి. Create alert వాటి మీద మీరు click చేస్తే అక్కడ మీ Email ID ఇస్తే, మీరు అక్కడ పేర్కొన్న

విషయం మీద Latest గా ప్రచురించబడ్డ పేపర్ను మీకు Email ద్వారా తెలియజేస్తుంది. దీని ద్వారా మీరు ఎప్పటికప్పుడు మీ విషయములో పరిశోధన ఎవరు ఏమి చేశారన్నది తెలుసుకోవచ్చు.

మీరు పరిశోధన చేసేటప్పుడు జర్నల్ పేపర్ని (Journal Paper) ఎంచుకోండి. ఎందుకంటే ఇందులో ప్రధాన ఆలోచన (Core Ideas of findings) ఇందులోనే లభిస్తుంది. శాస్త్రీయ ఆవిష్కరణ (latest scientific innovation) విషయానికొస్తే Conference paper కు ఎక్కువ విలువ ఉంటుంది.

మీరు ప్రధానంగా Journal Paper ఆధారంగా తీసుకొని మీ పరిశోధన ప్రారంభించండి. తరువాత తాజాగా పరిశోధన మీద

అవగాహన కోసం Conference paper లను చదివి అర్థం చేసుకోండి.

మరికొన్ని వెబ్ సైట్స్ క్రింద తెలుపబడినవి

1. Elsevier

2. Academia.edu

3. doaj.org

4. CORE.ac.uk

5. ScienceOpen

6. ERIC (Education Resources Information Center)


7. Microsoft Academic

ఇక మీరు ఒక పేపర్ను Download ఎలా చెయ్యాలో Screen shots చూస్తూ చదివి అర్థం చేసుకోండి.

ఈ రిసర్చ్ ఆర్టికల్ చాలా ఖరీదైనది. ఇలాంటి వాటిని కూడా మనము పైసా ఖర్చు లేకుండా Download చేసుకోవచ్చు.

మీరు దానికోసం scihub అని google లో search చేయండి

అప్పుడు మీకు sci-hub.tw అని ఉంటే క్లిక్ చేయండి లేదా మొదట ఏ sci-hub website ఉంటే అది క్లిక్ చేయండి.



URL: https://link.springer.com/article/10.1007/s42235-020-0042-3

పైన చూయించిన URL ని మీరు copy చేసుకొని ఇక్కడ paste చెయ్యండి.

అప్పుడు మీకు క్రింద చూపిన విధంగా paper Download అవుతుంది.

URL తో ప్రయత్నించినప్పుడు paper Download కాకపోతే DOI: Digital Object Identifier (DOI)

ఎక్కడ ఉందో వెతకండి అది కనిపించక పోతే Cite this article మీద click చెయ్యండి.

క్రింద ఉన్న చిత్రములో ఉన్న గుర్తు DOI నంబర్.

Cite this article

Liu, J., Xu, L., Xu, J. *et al.* Design, Modeling and Experimentation of a Biomimetic Wall-climbing Robot for Multiple Surfaces. *J Bionic Eng* **17**, 523–538 (2020). https://doi.org/10.1007/s42235-020-0042-3

Download citation

Published
23 May 2020

Issue Date
May 2020

DOI
https://doi.org/10.1007/s42235-020-0042-3

10.1007/s422……

కొన్ని పేపర్లలో DOI నంబర్ అంత సులువుగా దొరకదు మీరు అన్ని విధాలుగా ప్రయత్నించిన తరువాత, ఆ పేపర్ Title ను వివిధ రకాలుగా Search చేసి ప్రయత్నించండి, citation, author etc.



Search

JOURNALS ⌄   TOPICS ⌄

The Journal of
Physiology
A Publication of The Physiological Society



Topical Review | Open Access

Neuropsychological and neurophysiological aspects of brain-computer-interface (BCI) control in paralysis

Ujwal Chaudhary, Natalie Mrachacz-Kersting, Niels Birbaumer

First published:11 February 2020 | https://doi.org/10.1113/JP278775 Citations: 2

Edited by: Janet Taylor & Dario Farina

❊❊❊

3. పరిశోధన పేపరు ప్రచురించడం

(Research Paper Publish)

మీ విశ్వవిద్యాలయం ప్రమాణం ప్రకారం మీరు ఎన్ని Journals మరియు ఎన్ని Conference Paperలు ప్రచురించాలో మీకు రిసర్చ్ మీటింగ్లో తెలియజేస్తారు.

1. ఆ Journals UGC Normsలో తెలిపిన వాటిలో ఉండాలా? లేదా Annexure-I/II Journal అయి ఉండాలా? ఏదైనా ఒక్కటి ఉంటే సరిపోతుందా?

2. Scopus Indexed Journals అయి ఉండాలా?

3. Scopus Indexed, Web of Science Journals & Science Citation Index (SCI) అయి ఉండాలా? ఏదైనా ఒక్కటి ఉన్నా పర్వాలేదా?

4. Unpaid Journal ఉండాలా? Paid Journal ఉన్నా పర్వాలేదా?

పైన వాటికి మీకు సమాధానం లభించినప్పుడు ఏ Journal లో ప్రచురించాలన్న విషయాన్ని ఆలోచించాలి.

ఇప్పుడు మీ పరిశోధనా విభాగంలో ఉన్న ఒక జర్నల్ Scopus (స్కోపస్) లో ఉన్నదా లేదా అని ఎలా తెలుసుకోవాలో చూడండి.

ఉదా: https://www.ijert.org/

International Journal of Engineering Research & Technology (IJERT)

English
INTERNATIONAL JOURNAL OF ENGINEERING RESEARCH & TECHNOLOGY
IJERT
ISSN : 2278-0181
Search & Download more than 27000 research papers
OPEN ACCESS
Crossref
DOI - 10.17577
ARTICLE LEVEL METRICS
HOME ABOUT JOURNAL CALL FOR PAPERS TOPICS AUTHORS GUIDE ARCHIVE CONFERENCES CONFERENCE PROCEEDINGS CONTACT US LOGIN
+ Authors around the World
26000 + Articles Published
2 Million + Articles Views/Downloads
126 + Conferences

International Journal of Engineering Research & Technology is a **peer-reviewed,** open access and multidisciplinary **engineering, technology and science journal** that publishes original research & review articles of all major branches of Engineering, Science and Technology. We have adopted a fully open access publishing model which allows open global access to its published content so anyone can download & read articles round the clock totally free of cost. IJERT is included in many leading abstracting and indexing open access databases like Google Scholar & ResearchGate. For a complete list, view here.

IJERT does not charge readers or their institutions for access to more than 25000 published articles. The open access supports the rights of users to read, download, copy, distribute, print, search, or link to the full texts of these articles provided they are properly acknowledged and cited.

IJERT publishes **12 issues per year** not including special conference issues.

IJERT
IMPACT FACTOR
7.87
ISO 9001:2015
QUALITY MANAGEMENT SYSTEM CERTIFIED
SUBMIT PAPER
CURRENT ISSUE




ISSN లేక E-ISSN అని

కూడా ఉండవచ్చు

ఇక్కడ మీరు గమనిస్తే ISSN number (ISSN online) or (ISSN print) అని ఉంటుంది వాటిని Scopus websiteలో Paste చేయాలి. Scopus అని మీరు Googleలో Search చేస్తే ఈ క్రింద చూపించిన URL open అవుతుంది.

https://www.scopus.com/home.uri

క్రింద చూపించిన విధంగా Sources అనే గుర్తు మీద Click చేయండి



పైన చూయించిన విధంగా ISSNను Select చేసుకోండి. ఆ తరువాత పైన చూయించిన నెంబర్ను టైప్ చేయండి 2278-0181

Sources

ISSN  Enter ISSN or ISSNs

Find sources

ISSN: 22780181 x 2278-0181 x




CiteScore metrics for journals and serials

CiteScore metrics from Scopus are:

- Comprehensive
- Transparent
- Current and free

Use this page to find a source and view associated metrics. Use qualitative as well as quantitative metrics when presenting your research impact. Always use more than one quantitative metric. Learn more about CiteScore.

x



Filter refine list

Apply Clear filters

Display options 

0 result

Download Scopus Source List Learn more about Scopus Source List



No sources were found.

Please check your search terms and filters or try a different combination of search criteria.

పైన చూయించిన విధంగా చూయిస్తే అది Scopusలో లేదని అర్థం. మీరు దీనికి పంపించకపోవడం ఉత్తమం.

తరువాత Web of Science లో ఉందా అని చూద్దాము. అక్కడ కూడా ఇదే విధంగా ISSN నంబర్ని టైప్ చేయండి.

క్రింద చూయించిన విధంగా చూయిస్తే అది Web of Science

Web of Science Group Master Journal List Search Journals Match Manuscript Downloads Help Center Login

Already have a manuscript?

Use our Manuscript Matcher to find the best relevant journals!

Find a Match

Refine Your Search Results

2278-0181

Search

Search Results

Found 0 results (Page 1)

No search results found.

లో లేదని అర్థం. మీరు దీనికి పంపించకపోవడం ఉత్తమం.

ఇది ఇలా ఉంటే Scopus లో ఉన్న Journal ఒకటి చూద్దాం.

http://www.ije.ir/

International Journal of Engineering

MERC

IJE 1988

Home | News | Browse | Journal Info | Guide for Authors | Submit Manuscript | Reviewers | Contact Us | Login | Register

THOMSON REUTERS
SID
SCOPUS
IJE Transactions A
IJE Transactions B
IJE Transactions C
CAS
Google scholar
Crossref
EBSCO HOST
DOAJ DIRECTORY OF OPEN ACCESS JOURNALS
CIVILICA

Articles in Press

International Journal of Engineering (IJE) is published in three quarterly transactions. *Transactions A* (Basics) deal with the engineering fundamentals. *Transactions B* (Applications) are concerned with the application of engineering knowledge in the daily life of the human being and *Transactions C* (Aspects) - starting from January 2012 - emphasize on the main engineering aspects whose elaboration can yield knowledge and expertise that can equally serve all branches of engineering discipline.

Editor-in-Chief: Prof. G.D. Najafpour, Ph.D.
Full Edition Title: International Journal of Engineering
ISSN: 1025-2495
e-ISSN: 1735-9244
Publisher: Materials and Energy Research Center
Since: 1988

Transactions Title	ISSN	e-ISSN
International Journal of Engineering *Transactions A: Basics*	1728-1431	1735-9244
International Journal of Engineering *Transactions B: Applications*	1728-144X	1735-9244
International Journal of Engineering *Transactions C: Aspects*	2423-7167	1735-9244

Publication Information

Publisher
Materials and Energy Research Center

Acting Editor-in-Chief
Ghasem Najafpour

Associate Editor
Ali Haerian Ardakani

Editorial Manager
Alireza Khavandi

Editorial Board
Edgar Clausen
Om P. Malik
Miriam Balaban
Majid Molki

1728-1431

ISSN | Enter ISSN or ISSNs | Find sources

ISSN: 1728-1431 ×

CiteScore metrics for journals and serials

CiteScore metrics from Scopus are:

- Comprehensive
- Transparent
- Current and free

Use this page to find a source and view associated metrics. Use qualitative as well as quantitative metrics when presenting your research impact. Always use more than one quantitative metric. Learn more about CiteScore.



Filter refine list

Apply | Clear filters

Display options

Display only Open Access journals

Counts for previous 3 years

No minimum selected

Minimum citations


1 result

Download Scopus Source List | Learn more about Scopus Source List

All | Export to Excel | Save to source list | View metrics for year: 2018

	Source title	CiteScore	Highest percentile	Citations 2018	Documents 2015-17	% Cited
1	International Journal of Engineering, Transactions A: Basics *Open Access*	0.76	50% 136/275 General Engineering	197	259	43

ISSN no. టైప్ చేసిన తరువాత మీకు 1 result అని చూయిస్తుంది ఆ Journal పేరు మీద Click చేసి చూడండి. క్రింద రౌండ్ మార్క్లో CiteScore 0.76.



Cite Score ఎలా లెక్కించబడునో క్రింద చూయించడము జరిగింది.

Cite Score ఎంత ఎక్కువ ఉంటే అంత మంచి Journal అని భావించవచ్చు.

Cite Score మరియు Impact Factor కు ఉన్న వ్యత్యాసం:

Scopus Data అనుసరించుకొని CITESCORE ను నిర్ధారిస్తారు ఇది 3 సం. వ్యవధి మీద ఆధారపడి ఉంటుంది.

Web of Science Data అనుసరించుకొని IMPACT FACTOR ను నిర్ధారిస్తారు ఇది 2 సం. వ్యవధి మీద ఆధారపడి ఉంటుంది.

1 result

Download Scopus Source List   Learn more about Scopus Source List

All   Export to Excel   Save to source list   View metrics for year: 2018

	Source title	CiteScore	Highest percentile	Citations 2018	Documents 2015-17	% Cited
1	International Journal of Engineering, Transactions A: Basics *Open Access*	0.76	50% 136/275 General Engineering	197	259	43

CLICK

International Journal of Engineering, Transactions A: Basics

Open Access

Scopus coverage years: 2004, from 2006 to Present

Publisher: National Center for Scientific Research

ISSN: 1728-1431 E-ISSN: 1735-9244

Subject area: Engineering: General Engineering

View all documents   Set document alert   Save to source list


CiteScore 2018
0.76

SJR 2018
0.266

SNIP 2018
0.512

CiteScore   CiteScore rank & trend   CiteScore presets   Scopus content coverage

Year	Documents published	Actions
2020	42 documents	View citation overview
201[illegible]	83 documents	View citation overview
2018	52 documents	View citation overview



2008	30 documents
2007	26 documents
2006	10 documents
2004	38 documents

పైన ఉన్న చిత్రాన్ని మీరు గమనిస్తే 2005లో ఈ జర్నల్ Scopus లో లేదు.

CiteScore CiteScore rank & trend Ci

Year	Documents published
2020	42 documents
2019	83 documents
2018	52 documents

ముందు చూసిన చిత్రములో 2020లో 42 డాక్యుమెంట్స్ ఉన్నట్టు మనకి కనబడుతుంది. *అంటే ఈ జర్నల్ 2020లో కూడా Active గా ఉంది.* **ఇలాంటి జర్నల్స్ను మనము కళ్ళు మూసుకొని ఎంచుకోవచ్చు**. అలా కాకుండా 2020 లో ఏ ఒక్క డాక్యుమెంట్ లేకపోతే కంగారు పడనక్కర్లేదు. కానీ ఇలాంటి పరిస్థితి ఉన్నప్పుడు అందరి సలాహాలు తీసుకోవడం మంచిది. దీన్ని ఇంకా క్షున్నంగా పరిశీలించిన తరువాతే నిర్ణయాన్ని తీసుకోండి, తొందర పడవద్దు. ముఖ్యంగా ఇలాంటివి PAID జర్నల్ లో జరుగుతుంటాయి. చాలా మంది కొత్త-కొత్తలో వీటి గురించి తెలియక వారి శ్రమా మరియు డబ్బును కోల్పోయిన వారిని చాలా మందిని చూశాను.

Special Issues: పైన చూయించిన చిత్రం ప్రకారమే ఏ జర్నలైనా 2020లో తక్కువ సమయములో కొన్ని వందలు/వేల పేపర్లను ప్రచురించింటే అలాంటి జర్నల్కు మన

పేపర్ని పంపించడమన్నది RISK మరియు మన LUCK మీద ఆధారపడి ఉంటుంది. అదే విధంగా 2020 లో డాక్యుమెంట్స్ లేక పోయినా అలాంటి జర్నల్కు మన పేపర్ని పంపించడమన్నది కూడా రిస్క్ గానే భావించాలి.

చాలా మంది గైడ్లు వారికి e-mail రాంగనే మిమ్మల్ని పిలిపించి ఈ జర్నల్లో Scopus, Web of Science ఉంది అని చెబితే గుడ్డిగా మీరు చేసిన పరిశోధనను ఇలాంటి వాటికి పంపించవద్దు. మీరు నేను చెప్పిన విధంగా పరిశీలించి ఈ విషయాన్ని మీ గైడ్/సూపర్వైసర్ కు తెలియచేయండి కుదిరితే అవగాహన పరచండి.

Journals వారికి మిమ్మల్ని ఎలా ఆకర్షించాలో బాగా తెలుసు. ఎప్పటికి తొందర పడకుండా మిగతా డిపార్ట్మెంట్లో ఉన్న Research Scholars తో కూర్చోని క్షున్నంగా పరిశీలించిన తరువాతే మీ పేపర్ను పంపించండి. మీరు నేరుగా

ఆ జర్నల్ ఎడిటర్కు ఇ-మెయిల్ చేసినా, వారి సమాధానం చాక-చక్యంగా ఉంటుంది తస్మాత్ జాగ్రత్త.

Scimago: https://www.scimagojr.com/ ఇది మనకు జర్నల్ యొక్క రాంకింగ్ గురించి తెలియజేస్తుంది.

Q-Quartile Score, మీ పేపర్ Quality ని బట్టి

మీరు Q1 నుండి Q3 మధ్యలో ఉన్న జర్నల్ను ఎంచుకోండి



What is Q index of a journal?

Q index is the quartile score of a **journal** or a paper. It can be classified into 4 categories - Q1 - Top impactful 25% **journal** or paper. Q2 - Less impactful 25% **journal** or paper.

What is q1 q2 q3/q4 Journal? ^

Each subject category of **journals** is divided into four quartiles: **Q1**, **Q2**, **Q3**, **Q4**. **Q1** is occupied by the top 25% of **journals** in the list; **Q2** is occupied by **journals** in the 25 to 50% group; **Q3** is occupied by **journals** in the 50 to 75% group and **Q4** is occupied by **journals** in the 75 to 100% group.

laamyem abdelghani 6 months ago

i would like to know if the articles published in International Journal of Scientific Research in Engineering
will be appear in scopus database.

SCImago Team



Melanie Ortiz 6 months ago

Dear Laamyem, thank you very much for your comment, unfortunately we cannot help you with your request. We suggest you to consult the Scopus database directly. Remember that the SJR is a static image of a database (Scopus) which is changing every day. Best regards, SCImago Team

Q2 మరియు Q3 చాలా మంది ప్రాధాన్యత ఇస్తారు. Q4 ఉన్న జర్నల్స్ త్వరగా Scopus నుండి బయటకు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

Scimago అన్నది, జర్నల్ యొక్క ర్యాంకింగ్ను Scopus database ఆధారంగా విభజిస్తుంది. ఇది క్రింద ఉన్న చిత్రములో గమనించవచ్చు.

మీరు ఇంకొక విషయం గమనించాల్సింది ఏంటంటే జర్నల్ రివీవర్ కమెంట్స్ ఇవ్వడానికి, ప్రచురించడానికి ఎంత సమయం తీసుకుంటారు మరియు స్కోపస్లో రావడానికి ఎంత సమయం పడుతుంది. దీనికి తగ్గట్టు మీరు పలానా జర్నల్కు మీ పరిశోధన పేపరు పంపించాలా వద్ద అన్న నిర్ణయం తీసుకోవచ్చు.

నాకు కొంతమంది ప్రొఫెసర్లు ఇచ్చిన సలహా ఏమిటంటే మీరు మొదటి పేపరు తయారు చేసేటప్పుడే మీ Thesis వ్రాయడం మొదలెట్టాలని.

మీకు రిసర్చ్ పేపర్ వ్రాయడం రాకపోతే నిరుత్సాహ పడకండి దీనికి మీరు ఔట్సోర్సింగ్ చేసుకోండి కాని దీనికి ఇరవై వేలు పైగానే ఖర్చు అయ్యే అవకాశముంది. ఇక థీసిస్ వ్రాయడానికి ఇరవై వేల నుండి పాతిక వేలు తీసుకుంటున్నారు. నా అభిప్రాయంలో మీరే మీ తోటి పరిశోధకుల సలహాలతో స్వతహాగా వ్రాయడం ఉత్తమం. ఇది మీ భవిష్యత్తులో ఉపయోగపడుతుంది మరియు మీకు సంతృప్తినిస్తుంది.

***

నా మాట

Ph.D. చేసేటప్పుడు మీరు డిప్రెషన్ కు లోనౌతారు. దీనివళ్ళ చాలా మంది అఘాయిత్యాలకు పాలుపడ్డారు. ఇదే కాకుండ ఇంకెన్నో జరిగాయని మీకు తెలుసు. అందుకే మీరు పూర్తిగా relaxedగా ఉండండి. వీలైనంత వరకు mind ను ఫ్రీగా ఉంచండి. ఇది సాధ్యం కాదు కాబట్టి పూర్తిగా మీ పనిలో నిమజ్జనం కాకుండా, ఇతరులు ఏ పరిశోధన చేస్తున్నారు అని వాటి గురించి తెలుసుకుంటూ, మీ పరిశోధన గురించి చెబుతూ ఇలా ఓ మంచి వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోండి.

ఏదైన చేసేటప్పుడు అది రావట్లేదని అలాగే కూర్చొని చింతించకండి, అలా మీ తోటి రిసర్చ్ స్కాలర్స్ తో కాఫీ/టీ

తాగడానికి బయటకు వెళ్ళండి. అక్కడ మీ పరిశోధన గురించి మాట్లాడకుండా, ఏదో విషయాల మీద మాట్లాడుకోండి అవి మీ మనస్సును ఆహ్లాదించే విధంగా ఉండాలి/మీ టెన్షన్ నుండి పూర్తిగా బయటపడే విధంగా ఉండాలి. ఇలా చేసినప్పుడే మీరు మీ పరిశోధన మీద ఏకాగ్రత ఉంచడమేకాక ఏకాగ్రతతో పరిశోధనను చేయగలరు.

***